సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
మంగళవారం
15 ఏప్రిల్
2025
పేజీలు 8
గుంటూరు పల్నాడు

# అంబేద్కర్ విదేశీ విద్యానిధి మళ్లీ ప్రారంభిస్తాం

- మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటుకు సిద్ధం
- దళితుల కోసం యుద్ధం చేసిన యోధుడు అంబేద్కర్
- పొన్నెకల్లులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

దళితుల కోసం యుద్ధం చేసిన యోధుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, ఆ మహనీయుని స్ఫూర్తితో దళితుల అభ్యున్నతి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఎస్సీ విద్యార్థులు విదేశాల్లో చదవాలన్న కలను మళ్లీ నిజం చేస్తామని, అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను తిరిగి ప్రారంభిస్తున్నామని చెప్పారు. భవిష్యత్‌లో ఎస్సీ పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తామన్నారు. తాడికొండ నియోజకవర్గం పొన్నెకల్లులో సోమవారం జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. 1891, ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని మోవ్ గ్రామంలో అంబేద్కర్ జన్మించారు. ఆ రోజుల్లో బడుగులంటే సమాజంలో చిన్నచూపు ఉండేది. అంటరానితనం, వివక్ష, అసమానత, అవమానాలపై అంబేద్కర్ అలుపెరుగని పోరాటం చేశారు. దళితుల కోసం యుద్ధం చేశారు. 1927లో దళితులకు నీటి హక్కు కల్పించారు. 1930లో కాలారం ఆలయ ప్రవేశం చేయడమే కాకుండా తన వెంట దళితులను ఆలయానికి తీసుకెళ్లారు. 1947లో స్వాతంత్ర్యం వచ్చాక తొలి మంత్రివర్గంలో కీలకపాత్ర పోషించారు. సామాజిక న్యాయం, మౌలికహక్కులు, సమానత్వం గురించి రాజ్యాంగంలో పొందుపరిచారు. రాజ్యాంగం ఒక పేపరో, పుస్తకం కాదు... పవిత్రమైన గ్రంథం. భారత ప్రజాస్వామ్యానికి దశ, దిశా నిర్దేశించిన వ్యక్తి అంబేద్కర్. ఆయన ఏ ఒక్కరి వ్యక్తో,

మిగతా 3వ పేజీలో





## అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించిన తహశీల్దార్ కుటుంబరావు



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకొని మండల తహశీల్దార్ కార్యాలయం నందు మండల ఎమ్మార్వో కుటుంబరావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భీంరావ్ రాంజీ అంబేద్కర్ (డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గా సుపరిచితుడు) (1891 ఏప్రిల్ 14 అప్పటి సెంట్రల్ ప్రావిన్సెస్‌లో సైనిక స్థావరమైన 'మౌ' అన్న గ్రామంలో (ఇప్పటి మధ్యప్రదేశ్ లో) రాంజీ మలోజీ సాక్పాల్, భీమాబాయ్ దంపతులకు చివరి సంతానంగా జన్మించాడు. ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి, ప్రపంచ రాజ్యాంగ నిర్మాత అని ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ శరత్ , వీఆర్వోలు యలమంద, ప్రభాకర్, కే వెంకటగిరి , పత్రా రమేష్ , ఆతుకూరి రమేష్, శ్రీనివాస్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త,రాజకీయ నేత, సంఘ సంస్కర్త, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన.డా" బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా గుంటూరు లాడ్జ్ సెంటర్ నందు ఆలా కిరణ్, మల్లిక్ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ విగ్రహానికి పూలు మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందాం అని ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన..అంబేద్కర్ దేశసేవను స్మరించుకుందాం, అని దళితాభ్యుదయానికి అందరం పునరంకితమవుదాం అన్నారు.అనంతరం అంబేద్కర్ గారి విగ్రహానికి పూలు మాలలు వేసి ఘన నివాళులర్పించారు. తరువాత కేక్ కట్టింగ్,స్వీట్లు పంచినారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జాతీయ దాసు ఐక్యవేదిక సంఘం రాష్ట్ర నాయకులు సోమవారం గుంటూరు లాడ్జ్ సెంటర్లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రజలందరూ కృషి చేయాలని తెలిపారు.ఈ రోజున ప్రతి ఒక్క దళితుడు వారి యొక్క స్వేచ్ఛ, స్వాతంత్ర హక్కులు అనుభవిస్తున్నారంటే దానికి డాక్టర్" బి.ఆర్. అంబేద్కర్ మాత్రమే కారణమన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.డి.ఎస్. ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మెండెం శ్రీనివాసరావు,వీధి పాండురంగ స్వామి, నేలటూరి రవీంద్ర,చెవుల ఏడుకొండలు,మెండెం ఈశ్వరరావు,చెవుల. నాగరాజు,గంటి కంపు శ్రీనివాసరావు,ఇమ్మడి శ్రీనివాసరావు తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్.అంబేద్కర్



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** భారత రత్న, ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్.అంబేద్కర్ తన జీవితాంతం బడుగు, బలహీన వర్గాలకు సమాజంలో గుర్తింపు, అభివృద్ధికి విశేష కృషి చేశారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా తొలుత గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో విభాగాధిపతులు, కార్పొరేటర్లు, అధికారులతో అంబేద్కర్ చిత్రపటానికి, అనంతరం లాడ్జి సెంటర్ లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రెసిడెంట్ మీసాల శ్రీనివాసరావు, సెక్రెటరీ పఠాన్ గౌస్ మొహిద్దిన్ ఖాన్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి ఎం మహతి విచ్చేశారు. ఈ సంద్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మహానుభావుడి డా.బీఆర్ అంబేద్కర్‌ను భారత రాజ్యాంగ పితామహుడు అని స్వాతంత్ర్యం తరువాత దేశాన్ని సరైన దిశలో ముందుకు తీసుకెళ్లడంలో బీఆర్ అంబేద్కర్ కీలకపాత్ర పోషించారనేది జగమెరిగిన సత్యం అని భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బీఆర్ అంబేద్కర్ దేశానికి తొలి న్యాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని తన పదవీకాలంలో సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు అని తెలియజేశారు.అంబేద్కర్ రాసిన 'థాట్స్ ఆన్ లింగ్విస్టిక్ స్టేట్స్' పుస్తకంలో ఆయన మధ్యప్రదేశ్, బీహార్‌లను విభజించాలని సూచించారు. ఈ పుస్తకాన్ని రాసిన దాదాపు 45 సంవత్సరాల తరువాత 2000లో ఈ ప్రాంతాల విభజన జరిగింది అని తెలియజేశారు.పలువురు సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ 1947 ఆగస్టు 29వ తేదీన రాజ్యాంగ పరిషత్ ముసాయిదా కమిటీకి అధ్యక్షునిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నియమితులయ్యారు. కొత్త రాజ్యాంగాన్ని రూపొందించే బాధ్యత ఈ కమిటీదే. అలాగే.. బీఆర్ అంబేద్కర్ మన దేశంలో కార్మిక చట్టాలకు సంబంధించి అనేక మార్పులు చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 64 సబ్జెక్టుల్లో మాస్టర్. హిందీ, పాళీ, సంస్కృతం, ఇంగ్లీష్, ఫ్రెంచ్, జర్మన్, మరాఠీ, పర్షియన్, గుజరాతీ తదితన తొమ్మిది భాషల్లో బీఆర్ అంబేద్కర్‌కు మంచి పరిజ్ఞానం ఉంది. అంతేకాదు ఆయన సుమారు 21 సంవత్సరాల పాటు ప్రపంచంలోని అన్ని మతాలను తులనాత్మక అధ్యయనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎం శ్రీనివాసరావు, సెక్రటరీ పి గౌస్ మొహిద్దిన్ ఖాన్ వైస్ ప్రెసిడెంట్ పివీ రమణారెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎన్ శేఖర్ బాబు, ట్రెజరర్, వి శివ శంకర్ బాబు, సీనియర్ న్యాయవాదులు పీ జె లూకా, ఎన్ రామకోటేశ్వరరావు, పి సైదారావు, వై శ్రీనివాసరావు, సి హెచ్ ఎల్ ఎన్ మూర్తి, ఎస్ కె సిద్దయ్య, బి శ్రీనివాసరావు,ఎం ఎలిషా బాబు, జూనియర్ న్యాయవాదులు, గుమస్తాలు పాల్గొన్నారు.

**సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో..**

సమాజ్ పార్టీ వినుకొండ నియోజకవర్గం నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని సందర్భంగా ముందుగా నియోజకవర్గ నాయకులు ద్విచక్ర మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. తర్వాత స్థానిక జాషువా కళా ప్రాంగణం నందు జయంతి సభ నిర్వహించారు. ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి పూలమాలలతో నివాళు లర్పించారు. ఈ సభ కి వినుకొండ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కంభంపాటి నాగ వంశీ అధ్యక్షత వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిశ్రీ నేరేళ్ల రాజు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ మనకి చూపించిన మార్గం రాజ్యాధికారం ఆ రాజ్యాధికారం సాధించినప్పుడే మాత్రమే మనం ఆయన కలలను నెరవేర్చిన వాళ్ళు అవుతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మందా సురేష్ బాబు, పత్రా వెంకటయ్య,ధూపాటి విజయ్, పూనూరి జాన్సన్, గద్దల బాబు, ఒంగోలు నాగేశ్వరరావు, ఏనుబరి వరప్రసాద్, గాలి ముట్టి పవన్, ఉయ్యాల మునియ్య, సంపెంగుల ప్రేమ అలెగ్జాండర్,దేవయ్య, భవనాసి కోటేశ్వరరావు, విజయ్, మరియు తదితరులు పాల్గొన్నారు

## మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ : పల్నాడు ఎస్పీ కంచి శ్రీనివాసరావు



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్:** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని పల్నాడు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నందు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించిన పల్నాడు జిల్లా ఎస్పీకంచి శ్రీనివాసరావు ఈ సందర్భంగ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగ నిర్మాత అయిన "డా. బి ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. డా. బి ఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 న మహారాష్ట్రలోని మ్హో గ్రామంలో తక్కువ వర్గానికి చెందిన కుటుంబంలో జన్మించి, బాల్యంలో అనేక వివక్షలను ఎదుర్కొంటూ ఉన్నత విద్యను పొందారు. సమానత్వం, మానవ హక్కులు, విద్యా స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన కృషి అనర్వచనీయమైనది. వ్యక్తి లో ప్రతిభ ఉంటే అందరిలోను గుర్తింపు వస్తుంది అనడానికి నిదర్శనమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని, ఆయన అనేకమైనటువంటి విద్యలలో ప్రావీణ్యతను సంపాదించిన మహనీయుడు తెలిపారు. కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నందు డాక్టర్ పట్టాలు పొందారన్నారు. అప్పటి కాలంలో అత్యున్నత విద్యను అభ్యసించిన అతి కొద్ది భారతీయులలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒకరిని తెలిపారు. బహుజన హితాయ్, బహుజన సుఖాయ్" అనే తత్వంతో ఆయన బహుళ సంస్కరణలను అమలు చేశారు" అని అన్నారు. న్యాయవాదిగా ఆర్థికవేత్తగా రాజకీయవేత్తగా రాజ్యాంగ నిర్మాతగా అన్నిటికి మించి సామాజిక సంస్కర్తగా ఆయన పేరు చిరస్మరణీయం అని తెలిపారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలు మనకు మార్గదర్శిగా నిలవాలి. సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలి అని, పోలీస్ సిబ్బంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తితో ఉద్యోగ నిర్వహణ చేయాలని జిల్లా ఎస్పీ తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ తో పాటు,అదనపు ఎస్పీ (అడ్మిన్) సంతోష్ , అడ్మిన్ ఆర్.ఐ రాజా , వెల్ఫేర్ ఆర్.ఐ. గోపీనాథ్ ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన సిఐ ప్రభాకర్, ఎస్ఐ బాలకృష్ణ



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** వినుకొండ రూరల్ సీఐ బి ప్రభాకర్ , మరియు బండ్లమొట్ట ఎస్సై ఆవుల బాలకృష్ణ మూగచింతలపాలెం గ్రామం లో గ్రామ ప్రజలతో మాట్లాడినారు. వినుకొండ రూరల్ సీఐ మాట్లాడుతూ "ఈ మధ్యకాలంలో జరుగుతున్న దొంగతనాలు, గొడవలు సైబర్ నేరాలు, రాజకీయ పరమయిన గొడవలు , పొలముల/స్థలవివదాలు గురించి మాట్లాడినారు అదే విదంగా ప్రతీ ఒక్కరూ కూడా శక్తి యాప్ ఇన్స్టాల్ చేసుకోవాలని చెప్పినారు. అలాగే గంజాయి , డ్రగ్స్ నివారణ యొక్క ఆవశ్యకత గురించి చెప్పినారు. ఏమైనా అటువంటివి ఉన్న యెడల పోలీసు వారికి సమాచారం ఇవ్వవలసినదిగా చెప్పినారు. ముక్యంగా దొంగతనాలు జరగకుండా ముందస్తు తీసుకోవలసిన జాగ్రతలు గురించి ఈ క్రింది విదంగా తెలిపినారు. "ప్రతి ఇంట్లో రాత్రిళ్లు తలుపులు బలంగా వేసుకోవాలి. ఇంటి వద్ద కాంతులు ఉండేలా చూడండి." "ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతున్నారనిపిస్తే వెంటనే మాకు సమాచారం ఇవ్వండి. మీరు చెప్పిన ఒక్క సమాచారం ద్వారా పెద్ద ప్రమాదాన్ని నివారించవచ్చు." మరియు విలువైన వస్తువులు వీలయినంతవరకు ఇంటిలో ఉంచకుండా బ్యాంకు లాకర్ లో ఉంచుకోవటం మార్గం గా ఎంచుకోవాలి, గ్రామం నకు లో మరియు మరియు ముఖ్యమైన ప్రదేశాలలో , మరియు దేవాలయాలు /చర్చ్/మసీదు లవద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటానికి ప్రథీ ఒక్కరు ముందుకు రావాలీ, అలా పెట్టుకోగలిగితే గ్రామం లో ఎలాంటి అవాంచనీయ సంగటనలు, మరియు దొంగతనాలు, అనవసరమైన గొడవలు జరగకుండా ఉండేందుకు తోడ్పడతాయి. మరియు కొత్త బిఎన్ఎస్ చట్టాల పై అవగాహన కల్పించినారు.

# అంబేద్కర్ విదేశీ విద్యానిధి మళ్లీ ప్రారంభిస్తాం







(మొదటి పేజీ తరువాయి)

ఓ వర్గానికో ప్రతినిధి కాదు.. మనందరివాడు.

**దళితుల సంక్షేమం టీడీపీతోనే :**

పార్టీ ఆవిర్భావం నుంచి దళితుల సంక్షేమానికి తెలుగుదేశం పెద్దపీట వేస్తోంది. 2002లో ముందగుడు కార్యక్రమం పెట్టాం. స్టడీ సెంటర్లు పెట్టి ఎస్సీ, ఎస్టీ పిల్లలను చదవించాం. అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం ద్వారా పేద విద్యార్థులను చదివిస్తాం. ఈ పథకాన్ని మరింత మెరుగుపరుస్తాం. గతంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ. 15 లక్షలు, బీసీ, ఈబీసీ, కాపు, మైనారిటీ విద్యార్థులకు రూ. 10 లక్షలు ఆర్థిక సాయం చేశాం. సుమారు 7 వేల మందిని చదివించాం. ఇందుకోసం రూ. 467 కోట్లు వెచ్చించాం. 2014-2019 మధ్య 619 మంది ఎస్సీ విద్యార్థులకు, 55 మంది ఎస్టీ విద్యార్థులను చదివించాం. ఇందుకోసం రూ. 50 కోట్లు వ్యయం చేశాం. గత ప్రభుత్వం కేవలం 430 మందినే చదివించింది. దీన్నిబట్టి పేదలపై వారికి ఏమాత్రం ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చు. సబ్ ప్లాన్ తెచ్చాం. ఎస్సీ రైతుల కోసం రూ. 1,300 కోట్లు, హార్టికల్చర్ రంగంలోని ఎస్సీల కోసం రూ. 130 కోట్లు, ఇళ్ల నిర్మాణానికి రూ. 1,253 కోట్లు, గ్రామాల్లో అభివృద్ధి పనులకు రూ. 1,200 కోట్లు, జలజీవన్ మిషన్ కింద రూ. 478 కోట్లు ఖర్చు చేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా 1,241 ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో 2 లక్షల 35 వేల 600 మంది విద్యార్థులున్నారు. వారికి రూ. 1,331 కోట్లు ఖర్చు చేస్తున్నాం. రాష్ట్రంలో 21 లక్షల పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఉన్నాయి. వారి కోసం 200 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇస్తున్నాం. మీ ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ పెట్టి కరెంటు ఉత్పత్తి చేసి 200 యూనిట్లు వాడుకుని మిగిలింది ప్రభుత్వానికి ఇస్తే రూ. యూనిట్ కు 2.09 పైసలు ఇస్తాం. దీనివల్ల మీ ఆదాయం పెరుగుతుంది. నెలకు మీరు 100 యూనిట్లు ఇస్తే రూ. 210 రూపాయిలు మీ అకౌంట్ లో పడతాయి. ఏడాదికి రూ. 2500 నుంచి 3000 వేల వరకూ అదనపు ఆదాయం వస్తుంది. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఇల్లు కట్టుకునేందుకు 50 వేలు అదనంగా డబ్బు ఇస్తాం. ఇందుకోసం రూ. 780 కోట్లు ఇందుకు ఖర్చవుతుంది. ఏ సమాజం పురోగతి అయినా ఆ సమాజంలోని బలహీన వర్గాల పురోగతిపై ఆధారపడుతుందని అంబేద్కర్ అన్నారు. పేదలే దేవుళ్లు సమాజమే దేవాలయం అని చెప్పిన ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకెళ్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు మంచి స్థానాల్లో ఉన్నారు. 2047 నాటికి దేశంలోనే నెంబర్ వన్ స్టేట్‌గా ఏపీ నిలుస్తుంది.

**ప్రపంచంలోనే మేటి నగరంగా అమరావతి :**

గత ప్రభుత్వంలో పాలకులు అమరావతిని చంపేశారు. ఎడారి, స్మశానం అని ఎగతాళి చేశారు. మూడు రాజధానుల పేరుతో అమరావతిపై విష ప్రచారం చేశారు. కులం, మతం, ప్రాంతాల వారీగా వైషమ్యాలు రగిల్చిన వారికి ప్రజలు బుద్ధి చెప్పారు. ప్రజల ఆశీస్సులతో అమరావతిని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం. అమరావతికి దేశంలోని ప్రఖ్యాత విద్యాసంస్థలు రాబోతున్నాయి. ఇప్పటికే ఎస్ఆర్ఎమ్, విట్ కొలువుదీరాయి. అన్ని కాలేజీలను తీసుకొచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తాం.

**కూటమి పాలనలో ప్రజలకు స్వేచ్ఛ :**

నేను నా ప్రజలకు ఆయుధం ఇవ్వలేదు. దానికి బదులుగా ఓటుహక్కు ఇచ్చాను. దాన్ని ఉపయోగించుకుని ధీరుడిగా అవుతారో, లేక దానిని అమ్ముకుని బానిసలుగా మారతారో వారి చేతుల్లో ఉందని అంబేద్కర్ అన్నారు. మొన్నటి ఎన్నికల్లో సరిగ్గా అదే జరిగింది. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకుని ఆంధ్రప్రదేశ్ ఓటర్లు అందరూ ధీరులమని నిరూపించుకున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ లభించింది. గత ప్రభుత్వంలో ఐదేళ్లు మాట్లాడాలంటేనే ప్రజలు భయపడ్డారు. నేను ఎప్పుడూ చూడని రాజకీయం ఆ ఐదేళ్లలో చూశాను. నాలాంటి వారు కూడా బయటకు రాలేని పరిస్థితి. కష్టాలన్నీ పోయాయి. మన పాలనలో స్వర్ణయుగం రానుంది. గత పాలనలో ప్రజలను సభలకు బలవంతంగా తీసుకొచ్చేవారు. ప్రజలు పారిపోతుంటే చుట్టూ కందకాలు తవ్వారు. పాలకులు హెలికాప్టర్‌లో వస్తుంటే కింద చెట్లు కూల్చేవారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే కాకుండా నష్టపోయిన రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలనే ఉద్దేశంతో జనసేన, బీజేపీతో కలిసి కూటమిగా ఎన్నికలకు వెళ్లాం. అద్వితీయమైన గెలుపును ప్రజలు అందించారు. 10 నెలల్లో ఊహించిన దానికంటే ఎక్కువే చేశాం. చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా సూపర్ సిక్స్ ద్వారా పేదలకు అండగా నిలబడ్డాం. దీపం 2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. ఓ వైపు సంక్షేమం -అభివృద్ధి, మరోవైపు సుపరిపాలన... ఇదే ఎన్డీఏ ప్రభుత్వ విధానమని గర్వంగా చెబుతున్నాను.

**కుల వివక్షపై పోరాడాం :**

పార్టీ ఆవిర్భావం నుంచి కుల వివక్షతపై తెలుగుదేశం యుద్ధం చేసింది. 694 జీవో ప్రకారం జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కార కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశాం. అధికారులంతా వారానికోసారి గ్రామానికి వెళ్లేలా ఆదేశాలిచ్చాం. కుల వివక్ష చూపే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టేందుకు ఆదేశాలు ఇచ్చాం. దేవాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో అంటరానితనం నిర్మూలనకు చర్యలు తీసుకున్నాం. ఎస్సీ అట్రాసిటీ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక కోర్టులు పెట్టాం. మొదటిసారిగా దళితుణ్ణి లోక్ సభ స్పీకర్‌ని చేసిన ఘనత తెలుగుదేశానిదే. ఎస్సీ బిడ్డ బాలయోగి స్పీకర్‌గా బ్రహ్మాండంగా రాణించి దేశాన్ని మెప్పించారు. 1999లో దళిత మహిళ ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్‌ని చేసిన ఘనత కూడా తెలుగుదేశానికే దక్కింది. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ అధ్యక్షునిగా ఉన్నప్పుడే బి.ఆర్. అంబేద్కర్‌కి భారతరత్న వచ్చింది. ఎన్డీఏ ప్రభుత్వంలోనే అంబేద్కర్ గారి ఫోటో పార్లమెంటులో పెట్టారు. నేను యునైటడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉన్నప్పుడు ఎస్సీ వర్గానికి చెందిన కే. ఎల్. నారాయణన్ రాష్ట్రపతిని చేశాం. నాటి ప్రధాని వాజ్ పేయి సహకారంతో అబ్దుల్ కలామ్‌ని రాష్ట్రపతిని చేయడంలోనూ టీడీపీ పాత్ర ఉన్నందుకు గర్వంగా ఉంది.

**అర్హులందరికీ సంక్షేమం :**

ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షితమైన నీరు, అర్హులకు ఉచిత కరెంటు, ఇండ్లపై సోలార్ రూఫ్ టాప్‌ల ఏర్పాటు, ఇంటర్నెట్, మరుగుదొడ్లు నిర్మాణం, సొంతింటిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఒకప్పుడు రోడ్లు సరిగా ఉండేవి కావు. టెలిఫోన్ సౌకర్యం సరిగా లేదు. ఒకప్పుడు చదువుకోవాలంటే స్కూళ్లు లేవు, ప్రభుత్వం, ప్రవేటు భాగస్వామ్యంలో అన్నీ వచ్చాయి. ఒకప్పుడు ప్రభుత్వ లైసెన్స్ వస్తేనే ఇండస్ట్రీ పెట్టాలి. ఇప్పుడు తెలివి ఉంటే చాలు ఇండస్ట్రీ పెట్టొచ్చు. ఆదాయంతో పాటు ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. దీన్ని అరికట్టాలి. విద్యార్థులతో సీఎం చంద్రబాబు వర్చువల్‌గా మాట్లాడారు. టీడీపీ హయాంలో ప్రవేశపెట్టిన అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం ద్వారా విదేశాల్లో ఉన్నత చదువులు అభ్యసించి నేడు మంచి ఉద్యోగం చేస్తున్న వారితో ప్రజావేదిక నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా మాట్లాడారు.

**చంద్రబాబు, ఏపీ సీఎం :**

మారుమూల గ్రామంలో పుట్టిన ఆడబిడ్డ ఆస్ట్రేలియాలో పై చదువులు చదివి ఇంజినీర్ అయినందుకు గర్వపడుతున్నాను. ఆమెను స్ఫూర్తిగా తీసుకుని యువత మరింత పైకి రావాలి.

**అనిల్, ఇంజినీర్, కెనడా :**

మాది గుంటూరు జిల్లా తెనాలి. తెలుగుమీడియంలో చదివాను. అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా కెనడాలో మాస్టర్స్ చదివే అవకాశం వచ్చింది. మాది వ్యవసాయ కుటుంబం. నా తల్లిదండ్రులు చదువుకోలేదు. మా అమ్మమ్మ రోడ్లు ఊడ్చి నన్ను చదివించింది. నాకు పథకం కింద రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందింది. నేనిప్పుడు ఏడాదికి రూ. 60 లక్షలు సంపాదిస్తున్నానంటే అందుకు చంద్రబాబు గారే కారణమని గర్వంగా చెబుతున్నాను.

**చంద్రబాబు, ఏపీ సీఎం :**

మేము రూ. 10 లక్షలు సాయం చేస్తే ఇప్పుడు అనిల్ రూ. 60 లక్షలు సంపాదిస్తున్నాడు. భవిష్యత్‌లో రూ. కోటి సంపాదించాలని కోరుకుంటున్నాను. చాలా ఆనందంగా ఉంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలకు చేరిన వారిని చూస్తే గర్వంగా అనిపిస్తుంది. అనిల్, రత్నలత లాంటి వారిని యువత ఆదర్శంగా తీసుకోవాలి. బాగా చదువుకుంటే జీవితంలో మంచిగా స్థిరపడొచ్చు. ఇష్టపడి చదువుకుంటే కష్టం కూడా ఇష్టం అవుతుంది. అప్పుడు మీ లక్ష్యం తేలిగ్గా చేరుకోవచ్చు. అంబేద్కర్ జయంతి రోజున మీరు పీ4 కార్యక్రమం కింద ఒకటి లేదా రెండు కుటుంబాలను అనిల్, రత్నలత దత్తత తీసుకోవాలని సూచించారు. కర్మభూమిలో పనిచేయండి. జన్మభూమిని మర్చిపోవద్దు అని సీఎం చెప్పారు. ముఖ్యమంత్రి సూచనతో సొంతూరిలో పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అనిల్, రత్నలత ముందుకొచ్చారు.





## ఘనంగా జరుగుతున్న అగ్నిమాపక వార్షికోత్సవాలు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** వినుకొండ అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా మొదటి రోజైన ఈరోజు వినుకొండ అగ్నిమాపక కేంద్రమునకు పల్నాడు జిల్లా డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎస్. శ్రీధర్, విచ్చేసి బ్రోచర్ అండ్ పాంప్లెట్స్ ఆవిష్కరించారు అగ్నిమాపక అమరవీరులకు గౌరవ వందనం చేయడం జరిగింది. ఫైర్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో పల్నాడు జిల్లా డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ మన పల్నాడు జిల్లాలోని వినుకొండ అగ్నిమాపక కేంద్రం ఎక్కువ గ్రామాలు కవర్ చేస్తుందని అందులో భాగంగా అగ్నిమాపక వారోత్సవాలను వినుకొండ నుంచి ప్రారంభిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వినుకొండ అగ్నిమాపక కేంద్ర అధికారి బి. నాగేశ్వరరావు, లీడింగ్ ఫైర్ మాన్ కే. శ్రీనివాసరావు, డ్రైవర్ మరియు ఆపరేటర్స్ ఎస్వి. రమణారెడ్డి, కె. రవికుమార్, ఫైర్ మాన్స్ ఎస్ .కేశవ బాబు, జి. ప్రభాకర్ రెడ్డి, ఎం. కోటేశ్వరరావు, ఎస్.కె .మస్తాన్, ఎం. మల్లికార్జునరావు, హోంగార్డ్స్ జి .రామకృష్ణారావు, పి. భాష ఖాన్, ఎం. శ్రీను, ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు చుట్టుపక్కల ప్రజలు వారోత్సవాలలో పాల్గొనడం జరిగింది.

## మానవత్వం చాటిన వినుకొండ సిఐ శోభన్ బాబు, ఎస్సై సమీర్ భాష స్వర్ణలత



**వినుకొండ మేజర్ న్యూస్ :** పోలీస్ స్టేషన్ లో మహిళ కానిస్టేబుల్ కు శ్రీమంతం నిర్వహించిన వినుకొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్ సావిత్రి కి సీఐ శోభన్ బాబు, ఎస్ఐ లు స్వర్ణలత, షమిర్ భాషా, సత్యనారాయణ, స్టేషన్ సిబ్బంది శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. సంప్రదాయ బద్ధంగా సావిత్రి కి సీఐ శోభన్ బాబు సిబ్బంది బట్టలు, గాజులు పసుపు కుంకుమ, మిఠాయిలు, పండ్లు ఆందజేసారు. స్టేషన్ సిబ్బంది కుటుంబ సభ్యులుగా శ్రీమంతం నిర్వహించడంతో సావిత్రి సంతోషం వ్యక్తం చేసి సిబ్బంది ఆశీస్సులు తీసుకున్నారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించిన అంబటి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, ప్రపంచ మేధావి,బాబా సాహెబ్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 134వ, జయంతిని పురస్కరించుకొని పెదకాకాని మెయిన్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు తాడిబోయిన వేణుగోపాల్, మాజీ మండల అధ్యక్షుడు చాగంటి మురళీమోహన్ రెడ్డి , వైస్ ఎంపీపీ కామినేని శ్రీనివాసరావు , వెనిగండ్ల మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి , మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు దయానంద్ , సీనియర్ నాయకులు ఆలపాటి రాఘవ , మల్లికార్జున్ రెడ్డి, వేల్పుల నాగరాజు , సుంకర కృష్ణారెడ్డి , శంకర్, కారంకి వెంకటేశ్వరరావు, భాను, నాగరాజు,మల్లేశ్వరరావు ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

# సామాజిక న్యాయానికి కూటమిప్రభుత్వం కట్టుబడి ఉంది : చీఫ్ విప్ జీవీ

- శివశక్తి ఫౌండేషన్ తరపున సివిల్స్ స్కాలర్‌షిప్‌లు ప్రారంభం: జీవీ
- నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జీవీ





**వినుకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సామాజిక న్యాయానికి కూటమిప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందన్నారు... ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ ఆశయాల్లోనే ఈ సంకల్పం ఉందన్న ఆయన పల్నాడు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ యువత కోసం తమ శివశక్తి ఫౌండేషన్ తరపున సివిల్స్ స్కాలర్‌షిప్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని పల్నాడు కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్స్‌కు సన్నద్ధమయ్యే దళిత, బీసీలకు ప్రత్యేక స్కాలర్‌షిప్‌ను ఈ సందర్భంగా ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దళితవిద్యార్థుల్ని ఐఏఎస్, ఐపీఎస్‌లుగా తీర్చిదిద్దడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడాలి మనసారా కోరుకుంటున్నా అని తెలిపారు. ముందుగా జిల్లాలో, తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తాం. ప్రతిభ ఉన్న వారి అవకాశాలకు పేదరిక అడ్డు కావొద్దని లక్ష్యంతో శివ శక్తి ఫౌండేషన్ తరపున ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నామ ని అన్నారు. అంబేద్కర్ వంటి దేశభక్తుడు, రాజకీయవేత్త, రాజ్యాంగ నిర్మాత. సంఘసంస్కర్తలు చాలా అరుదుగా ఉంటారన్నారు. పేద, ధనికుల మధ్య అంతరం తగ్గాలని అంబేద్కర్ నిరంతరం కోరుకునే వారని, ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలోనూ అదే చెప్పారన్నారు. అంబేద్కర్, జ్యోతిరావు పూలే ఆశయాలను తెలుగుదేశం పార్టీ సాధిస్తుందని ప్రకటించారని గుర్తు చేశారు. అన్నట్లే పేదల అభివృద్ధికి బాటలు వేశారని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచారన్నారు. సీఎం చంద్రబాబు అదేబాటలో దళితుల, బీసీల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. వారి మేలు కోసం విద్యనే సరైన సాధనంగా గుర్తించి, గురుకుల పాఠశాలలు అభివృద్ధి చేశారన్నారు. అంబేద్కర్‌కు గుర్తుగా రూ. 100కోట్లు, రాజధానిలో 20 ఎకరాల భూమి కేటాయించి స్మృతివనం ఏర్పాటు చర్యలు తీసుకున్నారన్నారు. కానీ చంద్రబాబు మొదలు పెట్టిన ఆ పనులను గత వైకాపా ప్రభు త్వం అయిదేళ్లు పక్కన పెట్టేసిందని, అంబేద్కర్ విదేశీవిద్య పేరు కూడా మార్చి జగన్ పేరు పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ గొప్పతనం తెలియని అసమర్థులు వైకాపా వాళ్లని ఎద్దేవా చేశారు. ఆ పరిస్థితి మార్చేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ఇవన్నీ ఎందుకు చేయలేక పోయిందో ఉద్యమ నాయకులు ఆలోచించాలని కోరారు. 2047లో కూడా పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పని చేస్తున్నారని, పీ–4 విధానాన్ని తీసుకుని వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, కలెక్టర్ పి.అరుణ్ బాబు, తితిదే పాలకమండలి సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జంగా కృష్ణమూర్తి మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జీవీ ఆంజనేయులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్ర బుక్ లెట్ ను ఆవిష్కరించారు.

# ఇంటర్ ఫలితాలలో ఆదిత్య ఒకేషనల్ జూనియర్ కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** వెలువడిన ఇంటర్ ఫలితాలలో ఆదిత్య ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్టు ఆ కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ వై. వెంకట్రామయ్య, డైరెక్టర్స్ పెద్దారపు సీతయ్య, కొమెర లక్ష్మీనారాయణ, ప్రిన్సిపల్ కె. అశోక్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ కళాశాలకు చెందిన విద్యార్థి జంగాల భువన ద్వితీయ సంవత్సరం ఎల్.ఎం అండ్ డి గ్రూపులో 946 మార్కులు, 942 మార్కులతో బండారు రూట్ గ్రేసీ పల్నాడు జిల్లా ప్రథమ, ద్వితీయ ర్యాంక్ లు సాధించినట్లు తెలిపారు. అలాగే ఎంపిహెచ్ డబ్ల్యు(ఎఫ్) గ్రూప్ లో వి స్వాతి 915 మార్కులు సాధించగా, ఎంఎల్ టి లో కే వంశీ 921 మార్కులు సాధించి పట్టణ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారన్నారు. తమ కళాశాల లో 20 మంది విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించినట్లు వారు పేర్కొన్నారు. అలాగే ప్రథమ సంవత్సరం ఎంపి హెచ్ డబ్ల్యు(ఎఫ్)గ్రూపులో 468 మార్కులతో డి ప్రసన్న టౌన్ ఫస్ట్ కాగా, 461 మార్కులతో పి కె దివ్య టౌన్ సెకండ్ సాధించిందన్నారు. అలాగే ఎం ఎల్ టి గ్రూప్ లో 421 మార్కులతో హనుమానాయక్ కాలేజ్ ఫస్ట్ ర్యాంక్ సాధించాడన్నారు. 25 మంది విద్యార్థులు మొదటి సంవత్సరంలో 400 మార్కులు పైగా సాధించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు ఘనంగా అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానప్రసూన్నాంబ అమ్మవారి శంకుస్థాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జూలకంటి..!



**రెంటచింతల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాలువాయి గ్రామంలో వేంచేసియున్న శ్రీ జ్ఞానప్రసున్నాంబ సమేత శ్రీకాళహస్తేశ్వర స్వామి వారి దేవస్థాన ప్రాగణంలో రామరాజు చంద్రశేఖరరావు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ జ్ఞాన ప్రసున్నాంబిక అమ్మవారి ఆలయ శంకుస్థాపన వేడుకల్లో కార్యక్రమంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వేధోక్తంగా శంకుస్థాపన క్రతువును ముగించుకుని, స్వామి వారి దర్శనం చేసుకున్నారు. అనంతరం గ్రామపెద్దలు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రంలో రెంటచింతల మండలం, పాలువాయి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్నిమాపక అమరవీరులకు నివాళులర్పించి

### కరపత్రాలను, గోడ పత్రికలను ఆవిష్కరించిన ఫైర్ ఆఫీసర్ కె శ్రీనివాసరావు

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా ఈరోజు పిడుగురాళ్ల అగ్నిమాపక కేంద్రంలో మొదటిరోజు అగ్నిమాపక అమరవీరులకు నివాళులర్పించి కరపత్రాలను గోడపత్రికలను ఆవిష్కరించడం అయినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిడుగురాళ్ల ఆర్టీసీ డిఎం వి కోటేశ్వర నాయక్, ఏ ఎమ్ ఎఫ్ ఏ రాజా, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ వి శ్రీనివాసరావు, డాక్టర్ మూర్తి, యడవల్లి సాంబశివరావు, స్కాలర్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



# చరిత్రలో అంబేడ్కర్ పేరు సువర్ణలిఖితం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- ఆ మహనీయుని బాటలో పయనిస్తాం
- అంబేడ్కర్ ఆశయాలే కూటమికి మార్గదర్శకం
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో నివాళులర్పించిన శాసనసభ్యులు నసీర్

సమానత్వం కోసం అనునిత్యం పరితపించిన పోరాట శిఖరం రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి అంబేడ్కర్ అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సోమవారం గుంటూలోని తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ జాతి, మత, భేదాల హద్దులను చెరిపేసిన మహెూన్నత రూపం అంబేడ్కర్ అని కొనియాడారు. దేశ చరిత్రలో అంబేద్కర్ పేరు సువర్ణ లిఖితమని, ఆయన వ్యక్తి మాత్రమే కాదని, ఓ సామాజిక, రాజకీయ ఉద్యమమని పేర్కొన్నారు. కులవివక్ష, అవమానాలకు కుంగిపోకుండా విద్యతోనే విముక్తి సాధించాలన్న సంకల్పంతో పోరాటం చేశారని చెప్పారు. అంబేద్కర్ ఆశయాల సాధనలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీల స్థాపనతోపాటు డిజిటల్ తరగతులు, కమ్యూనికేషన్ సెంటర్ల ఏర్పాటుతో విద్యా సమానత్వం తీసుకొచ్చారని తెలిపారు. దళితులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కార్పొరేషన్ ద్వారా రుణాల మంజూరు, విదేశీ విద్యా పథకం వంటి పథకాలతో అంబేద్కర్ మార్గంలో పయనిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మీరవాలి,గుడిమెట్ల దయా రత్నం, ఎర్రగుంట్ల ఆనంద్ బత్తుల భాస్కర్, ఎర్రంశెట్టి గిరి, చాట్ల విజయబాబు, దేవా, బాబురావు, , అల్లం బాజీ, చల్లా ఆంజనేయ ప్రసాద్, అచ్చి కిరణ్, మధు, మాలయాద్రి తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ప్రగతి ప్రదాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

## జడ్పీ చైర్మన్ హెనీ క్రిస్టినా నివాళి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** అణగారిన వర్గాల ప్రగతి ప్రదాత భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శనీయులని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా పేర్కొన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన జయంతి వేడుకల్లో చైర్పర్సన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశానికి జిల్లా పరిషత్ కార్యాలయ ఉద్యోగిని టీ. ఉషా దేవి అధ్యక్షత వహించారు. చైర్ పర్సన్ తన సంఘాన్ని కొనసాగిస్తూ ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన స్ఫూర్తి ప్రదాత అని తెలిపారు. మహిళలకు ఓటు హక్కు కల్పించడమే కాకుండా అణగారిన వర్గాల



అభ్యున్నతికి అనేక చట్టాలను తీసుకువచ్చారని తెలిపారు. అందరికీ సమన్యాయం జరగాలని రాజ్యాంగాన్ని రూపొందించారని నివాళులు అర్పించారు. పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘ నాయకుడు డాక్టర్ కూచిపూడి మోహన్ రావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్గంలో అందరూ నడవాలని సూచించారు. ఆయన ప్రపంచం మేధావని కొనియాడారు. అకౌంట్స్ ఆఫీసర్ సామ్యూల్ పాల్ , జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేడ్కర్ మాటే..
# కూటమి బాట

- అంబేడ్కర్ సామాజిక ఉద్యమ శిఖరం
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- పలు చోట్ల రాజ్యాంగ నిర్మాత విగ్రహాలకు ఘన నివాళులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

దేశంలో మహిళలు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు బాబాసాహెబ్ అంబేడ్కర్ అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని మంగళదాస్ నగర్, గడ్డిపాడు ప్రాంతాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి మహెూన్నత వ్యక్తి అంబేడ్కర్ అని, ఆయన రూపొందించిన రాజ్యాంగమే దేశాన్ని దిక్సూచిగా మారిందని తెలిపారు. అంబేడ్కర్ ఆశయాలతో అన్ని వర్గాలకు సమాన ఆర్థిక అభివృద్ధికి సీఎం చంద్రబాబు చర్యలు తీసుకున్నారు. అంబేడ్కర్ గారి బాటలో సీఎం చంద్రబాబు నాయుడు ఈ-గవర్నెన్స్ అమలు చేసి, పాలనలో పారదర్శకతకు పెద్ద పీట వేశారన్నారు. ప్రతి ఒక్కరూ విద్యను ఆయుధంగా మలుచుకుని సమసమాజ స్థాపనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు ( చిన కొండయ్య )
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | | |
|---|---|---|---|
| పి. బాలు ( చిన కొండయ్య ) బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987 | ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466 | |
| ఎం.ఏడుకొండలు సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455 | జి.హిరన్మాయి( కన్నల్ ) నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327 | |
| శేషగిరి రాజు మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201 | వై.ఏసుబాబు గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951 | చెవుల రంగారావు మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635 |
| యం.కృష్ణ మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149 | వి.రవికుమార్ తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200 | డి. చైతన్య వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453 | ఎస్.కె.రఫీ చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 99493352147 |
| జి.ఏలియా ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959 | బి.సాంబశివరావు రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676 | రమేష్ దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840 |
| కె.నాగరాజు రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000 | డి.రమేష్ ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్ శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987 | లక్ష్మీనారాయణ రెంటచింతల రిపోర్టర్ సెల్ : 800079075 | వి.వెంకటరెడ్డి బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991 | పి.వెంకటేశ్వర్లు దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్ వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723 | ఎస్.విజయభాస్కర్ గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538 | షేక్ నాగూర్ నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300 | ఎం.కోటేశ్వరరావు మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169 |
| సి.హెచ్.ప్రసాద్ గుంటూరు సిటీ రిపోర్టర్ సెల్ : 8125309319 | పి.ఆనంద్ వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239 | జి.బాలాజీ తాడికొండ రిపోర్టర్ సెల్ : 9603424824 | రమేష్ నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600 |
| తేళ్ల రవీంద్రబాబు గుంటూరు రిపోర్టర్ సెల్ : 7396234032 | | | |

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.

Previovs Paper

# APPSC Group-2 Mains
# జనరల్ స్టడీస్ పేపర్-1

(గత సంచిక తరువాయి.....)

**99. ఇండియన్ యూనియన్‌ను కేంద్రీకృత ధోరణితో కూడిన సమాఖ్యగా ఎవరు అభివర్ణించారు?**
1. ఐవర్ జెన్నింగ్స్ 2. కె.సి. వేర్
3. జవహర్‌లాల్ నెహ్రూ 4. హెచ్.వి. కామత్

**100. భారత సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచే అధికారం ఎవరికి ఉంది?**
1. లా కమిషన్ 2. భారత రాష్ట్రపతి
3. పార్లమెంట్ 4. కొలీజియం

**101. క్రింది రాజకీయ పార్టీలను వాటి స్థాపన యొక్క కాలక్రమానుసారంగా అమర్చండి.**
ఎ. సమాజ్ వాదీ పార్టీ
బి. ద్రవిడ మున్నేట్ర కళగం
సి. బహుజన్ సమాజ్ పార్టీ
డి. తెలుగుదేశం పార్టీ
1. బి,డి,సి,ఎ 2. డి,బి,సి,ఎ
3. బి,డి,ఎ,సి 4. బి,ఎ,డి,సి

**102. సమాచారహక్కు చట్టంలోని నిబంధనల ప్రకారము రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్‌ను క్రింది వారిలో ఎవరితో కూడిన కమిటీ సిఫార్సులపై గవర్నర్ నియమిస్తారు.**
ఎ. సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రి
బి. సంబంధిత రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి. రాష్ట్ర అసెంబ్లీలోని ప్రతిపక్ష నాయకుడు
డి. ముఖ్యమంత్రి నామినేట్ చేసిన క్యాబినేట్ మంత్రి
1. ఎ,బి,సి మరియు డి
2. ఎ,సి మరియు డి
3. ఎ,బి మరియు సి
4. బి,సి మరియు డి

**103. క్రింది వాటిలో ఏది భారత రాజ్యాంగంలోని సమాఖ్య సూత్రాలను ఉల్లంఘిస్తుంది?**
ఎ. గవర్నర్ కార్యాలయం బి. కేంద్ర సేవలు
సి. కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ కార్యాలయం
డి. అత్యవసర అధికారాలు
1. ఎ,బి,సి మరియు డి 2. ఎ,సి మరియు డి
3. ఎ మరియు డి మాత్రమే 4. ఎ మాత్రమే

**104. జాబితా-1ని జాబితా -2తో సరిపోల్చండి.**

| జాబితా-1 (విషయం) | జాబితా-2 (జాబితా) |
|---|---|
| ఎ. హైకోర్టుల వ్యవస్థ | 1. ఉమ్మడి జాబితా |
| బి. ఖనిజ హక్కులపై పన్నులు | 2. యూనియన్ జాబితా |
| సి. విద్య | 3. రాష్ట్ర జాబితా |


కోడ్‌లు :
1. ఎ-2,బి-3,సి-1 2. ఎ-3,బి-2,సి-1
3. ఎ-2,బి-1,సి-3 4. ఎ-1,బి-2,సి-3

**105. క్రింది ఏ చట్టం ద్వారా బెంగాల్ గవర్నర్ జనరల్ భారత గవర్నర్ జనరల్‌గా నియమించబడ్డారు.**
1. 1853 చార్టర్ చట్టం
2. 1793 చార్టర్ చట్టం
3. 1833 చార్టర్ చట్టం
4. 1858 భారత ప్రభుత్వ చట్టం.

**106. లోక్‌పాల్ మరియు లోకాయుక్త చట్టం 2013 ఎప్పుడు అమలులోకి వచ్చింది?**
1. 1 జనవరి 2014 2. 16 జనవరి 2014
3. 17 డిసెంబరు 2013 4. 1 డిసెంబరు 2013

**107. రాష్ట్ర జాబితాలో పేర్కొనబడిన విషయాలపై పార్లమెంటు ఈ క్రింది సందర్భాలలో చట్టాలు చేయవచ్చు.**
ఎ. రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల అభ్యర్థనపై
బి. రాజ్యసభలో హాజరై మరియు ఓటింగ్ చేస్తున్న సభ్యులలో కనీసం మూడింట రెండొంతుల మంది తీర్మానాన్ని ఆమోదించి జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఈ అంశంపై చట్టాలు చేయడానికి పార్లమెంటుకు అధికారం ఇచ్చినపుడు
సి. అంతర్జాతీయ ఒప్పందాల ప్రకటన
డి. లోక్‌సభలో హాజరై మరియు ఓటింగ్ చేస్తున్న సభ్యులలో కనీసం మూడింట రెండొంతుల మంది తీర్మానాన్ని ఆమోదించి జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఈ అంశంపై చట్టాలు చేయడానికి పార్లమెంటుకు అధికారం ఇచ్చినపుడు
1. ఎ,బి,సి మరియు డి
2. ఎ, బి మరియు డి మాత్రమే
3. ఎ,బి మరియు సి మాత్రమే
4. ఎ మరియు సి మాత్రమే

**108. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా 11వ ప్రాథమిక విధి జోడించబడింది?**
1. 86వ రాజ్యాంగ సవరణ చట్టం, 2001 2 . 86వ రాజ్యాంగ సవరణ చట్టం, 2002
3. 96వ రాజ్యాంగ సవరణ చట్టం, 2001 4 . 96వ రాజ్యాంగ సవరణ చట్టం, 2002




**109. వాదన(ఎ) - యుపిఎస్‌సి భారతదేశంలో సెంట్రల్ రిక్రూటింగ్ ఏజెన్సీ**
**కారణం (ఆర్) - ఇది స్వతంత్ర నియామక రాజ్యాంగ సంస్థ**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము మరియు (ఆర్), (ఎ) యొక్క సరైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము కాని (ఆర్), (ఎ)యొక్క సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం, కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, కాని (ఆర్) నిజం.

**110. వాదన (ఎ) - 73వ రాజ్యాంగ సవరణ చట్టం దేశంలో అట్టడుగు ప్రజాస్వామిక సంస్థల పరిణామంలో ఒక ముఖ్యమైన మైలురాయి.**
**కారణం (ఆర్) - ఈ చట్టం పంచాయితీ రాజ్ సంస్థలను రాజ్యాంగంలోని న్యాయపరిధిలోకి తీసుకొచ్చింది.**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము మరియు (ఆర్), (ఎ) యొక్క సరైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము కాని (ఆర్), (ఎ)యొక్క సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం, కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, కాని (ఆర్) నిజం.

**111. వాదన (ఎ) - అఖిల భారత సర్వీసులు రాజ్యాంగంలోని సమాఖ్య సూత్రాన్ని మరియు రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని ఉల్లంఘిస్తాయి.**
**కారణం (ఆర్) - అఖిల భారత సర్వీసు అధికారులు కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారము నిర్వహించబడతారు. మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు వారిపై పూర్తి నియంత్రణ ఉండదు.**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము మరియు (ఆర్), (ఎ) యొక్క సరైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము కాని (ఆర్), (ఎ)యొక్క సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం, కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, కాని (ఆర్) నిజం.

**112. వాదన (ఎ) - నీతి ఆయోగ్ రాజ్యాంగేతరమైన సలహా సంస్థ**
**కారణం (ఆర్) - గ్రామ స్థాయిలో విశ్వసనీయమైన ప్రణాళికలను రూపొందించడానికి యంత్రాంగాలను అభివృద్ధి చేయడం మరియు ప్రభుత్వ ఉన్నత స్థాయిలలో వీటిని క్రమంగా సమీకరించడం నీతి ఆయోగ్ యొక్క లక్ష్యాలలో ఒకటి.**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము మరియు (ఆర్), (ఎ) యొక్క సరైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము కాని (ఆర్), (ఎ)యొక్క సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం, కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, కాని (ఆర్) నిజం.

**113. వాదన (ఎ) - ఆర్టికల్ 263 రాష్ట్రాల మధ్య మరియు కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య సమన్వయం కోసం ఒక అంతర్ రాష్ట్ర కౌన్సిల్ ఏర్పాటుకు సంబంధించినది.**
**కారణం (ఆర్) - ఇంటర్-స్టేట్ కౌన్సిల్ ఏర్పాటు కోసం రాజమన్నార్ కమిటీ బలమైన వాదన చేసింది.**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము మరియు (ఆర్), (ఎ) యొక్క సరైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము కాని (ఆర్), (ఎ)యొక్క సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం, కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, కాని (ఆర్) నిజం.

**114. క్రింది వాటిలో రాష్ట్రపతిచే విధించబడ్డ జాతీయ ఎమర్జెన్సీ సరైన పర్యవసానాలు ఏది(వి)?**
ఎ. కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య రాజ్యాంగబద్ధమైన ఆర్థిక పంపిణీని రాష్ట్రపతి సవరించగలరు.
బి. ఏదైనా విషయంపై రాష్ట్రానికి కార్యనిర్వాహక ఆదేశాలు ఇవ్వడానికి కేంద్రానికి అర్హత ఉంటుంది.
సి. రాష్ట్రపతి పౌరుల అన్ని ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేయవచ్చు.
1. ఎ మరియు బి మాత్రమే 2. బి మరియు సి మాత్రమే 3. ఎ మాత్రమే 4 . ఎ,బి మరియు సి

**115. క్రింది ప్రకటనలలో ఏది(వి) సరైనది(వి)?**
ఎ. పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ (పిఐఎల్) ని సోషల్ యాక్షన్ లిటిగేషన్ అని కూడా అంటారు.
బి. పిల్ అనేది న్యాయపరమైన నియంత్రణ యొక్క ఫలితం.
సి. జస్టిస్ వి.ఆర్. కృష్ణయ్యర్ మరియు పి.ఎన్. భగవతి పిల్ అనే భావనకు మార్గదర్శకులు.
1. ఎ మరియు సి మాత్రమే
2. ఎ,బి మరియు సి
3. ఎ మరియు బి మాత్రమే
4. బి మరియు సి మాత్రమే

**116. క్రింది వాటిలో ఏది కేంద్రం-రాష్ట్ర సంబంధాలపై కాదు?**
1. సర్కారియా కమిషన్
2. ఇంద్రజిత్ గుప్తా కమిటీ
3. రాజ్‌మన్నార్ కమిటీ
4. ఎమ్.ఎమ్. పూంచి కమిషన్

**117. క్రింది వాటిలో ఏది ఒక రాజకీయ పార్టీ జాతీయ పార్టీగా గుర్తించబడటానికి షరతు కాదు?**
1. ఆ పార్టీ కనీసం మూడు రాష్ట్రాల నుండి లోక్‌సభలో రెండు శాతం సీట్లను గెలుచుకోవాలి.
2. ఆ పార్టీ లోక్‌సభ లేదా శాసనసభలకు జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఏదైనా నాలుగు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలలో చెల్లుబాటు అయ్యే ఓట్లలో, ఆరుశాతం ఓట్లు పొందాలి మరియు ఏదైనా రాష్ట్రం లేదా రాష్ట్రాల నుండి నాలుగు లోక్‌సభ స్థానాలను గెలుచుకోవాలి.
3. ఏదైనా నాలుగు రాష్ట్రాల్లో రాష్ట్ర పార్టీగా గుర్తింపు పొందాలి.
4. ప్రైవేట్ కావు.

**118. 73వ రాజ్యాంగ సవరణ చట్టానికి సంబంధించి ఏది(వి) సరైనది(వి) కావు?**
ఎ. 18 ఫంక్షనల్ అంశాలను పంచాయితీల పరిధిలో ఉంచారు.
బి. నాగాలాండ్, మేఘాలయ, మిజోరాం రాష్ట్రాలకు ఈ చట్టం వర్తించదు.
సి. పంచాయితీల ఎన్నికల వ్యవహారాల్లో కోర్టుల జోక్యాన్ని చట్టం నిషేధిస్తుంది.
డి. ఈ చట్టం ప్రకారం బీసీలకు సీట్ల రిజర్వేషన్ తప్పనిసరి నిబంధన.
1. ఎ మరియు డి మాత్రమే
2. ఎ,బి మరియు డి మాత్రమే
3. ఎ మరియు బి మాత్రమే
4. ఎ,సి మరియు డి మాత్రమే.

**119. రాష్ట్రపతి ఎన్నుకొనే ఎలక్టోరల్ కాలేజీలో ఎవరు ఉంటారు?**
ఎ. పార్లమెంటు ఉభయ సభలకు నామినేటెడ్ సభ్యులు.
బి. పార్లమెంటు ఉభయ సభలకు నామినేటెడ్ సభ్యులు.
సి. అన్ని రాష్ట్రాల శాసనసభకు ఎన్నికైన సభ్యులు.
డి. అన్ని రాష్ట్రాల శాసనసభకు నామినేట్ చేయబడిన సభ్యులు.
ఇ. ఢిల్లీ ఎన్‌సిటి మరియు పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతం యొక్క శాసన సభలకు ఎన్నికైన సభ్యులు.
1. ఎ,బి,సి,డి మరియు ఇ 2. ఎ,బి,సి మరియు డి
3. ఎ,సి మరియు ఇ 4. ఎ మరియు సి

**120. క్రింది వాటిలో ఏ రాజ్యాంగ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమైనది మరియు చెల్లదని సుప్రీంకోర్టు 2015లో ప్రకటించింది?**
1. 96వ రాజ్యాంగ సవరణ చట్టం
2. 100వ రాజ్యాంగ సవరణ చట్టం
3. 97వ రాజ్యాంగ సవరణ చట్టం
4. 99వ రాజ్యాంగ సవరణ చట్టం

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 99) 1, | 100) 3, | 101) 1, | 102) 2, | 103) 2, |
| 104) 1, | 105) 3, | 106) 2, | 107) 3, | 108) 2, |
| 109) 2, | 110) 1, | 111) 1, | 112) 2, | 113) 2, |
| 114) 1, | 115) 1, | 116) 2, | 117) 4, | 118) 1, |
| 119) 3, | 120) 4 | | | |

# APPSC, TSPSC
## గ్రూప్-1, గ్రూప్-2, JL, DL




**భారత రాజ్యాంగం భాగాలు:**

**రాజ్యాంగ పరిషత్ కు ప్రాతినిధ్యం వహించిన తెలుగు వారు:-**

- టంగుటూరి ప్రకాశం, నీలం సంజీవరెడ్డి, పట్టాభి సీతారామయ్య, దుర్గాబాయి దేశ్ముఖ్, కళా వెంకట్రావు, కల్లూరు సుబ్బారావు, మోటూరు కృష్ణారావు, సి. దానయ్య, ఎన్.జి.రంగా .

**రాజ్యాంగ పరిషత్ కు ఎన్నికైన కొందరు ప్రముఖులు:-**

- జాతీయ కాంగ్రెస్ పార్టీ -జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ .
- అఖిల భారత కార్మిక వర్గం -బాబు జగ్జీవన్ రామ్ .
- అఖిల భారత ముస్లిం లీగ్ - మహమ్మద్ అలీ జిన్నా.
- అఖిల భారత షెడ్యూల్ కులాలు -డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.
- అఖిల భారత మహిళా సంఘం -హంస మెహతా, సరోజినీ నాయుడు.
- జమీందారుల మహా సంఘం -దర్భంగా మహారాజా.
- అఖిలభారత హిందూ మహాసభ -శ్యాం ప్రసాద్ ముఖర్జీ, ఎమ్మార్ .జయకర్.
- ఆంగ్లో ఇండియన్లు -ఫ్రాంక్ ఆంథోని.
- ముస్లిం వర్గం -సయ్యద్ సదుల్లా, మౌలానా అబుల్ కలామ్.
- మైనార్టీ వర్గం -హెచ్ .సి. ముఖర్జీ
- పార్సీ వర్గం -హెచ్పి .మోడీ.
- సిక్కు వర్గం -సర్దార్ బలదేవ్ సింగ్ ,హుకుం సింగ్.

**రాజ్యాంగ పరిషత్ సభ్యుల సంఖ్య:-**


- 1946లో అనగా ప్రారంభంలో రాజ్యాంగ పరిషత్ లోని మొత్తం సభ్యుల సంఖ్య - 389

**రాజ్యాంగ పరిషత్ లో ప్రాంతాలవారీగా కేటాయించిన స్థానాలు.**

- 11 బ్రిటిష్ పాలిత రాష్ట్రాలకు 292 స్థానాలు కేటాయించారు.
- నాలుగు బ్రిటిష్ కేంద్ర పాలిత రాష్ట్రాలకు 4 స్థానాలు కేటాయించారు.
- భారతదేశంలో గల స్వదేశీ సంస్థానాలకు రాజ్యాంగ పరిషత్ లో కేటాయించిన స్థానాలు - 93.

**భారత రాజ్యాంగం వివిధ దేశాల నుండి స్వీకరించిన అంశాలు.**

- భారత ప్రభుత్వ చట్టం 1935:- కేంద్ర రాష్ట్ర సంబంధాలు, గవర్నర్ విచక్షణ అధికారాలు, ఫెడరల్ న్యాయస్థానం, అత్యవసర పరిస్థితికి సంబంధించిన విశేషాలు, పబ్లిక్ సర్వీస్ కమిషన్లు, పరిపాలన విషయాలు, సమాఖ్య వ్యవస్థ, రాష్ట్రపతి పాలన.
- **బ్రిటిష్ రాజ్యాంగం:-**
  పార్లమెంటరీ ప్రభుత్వ విధానం, ద్విసభా విధానం, శాసన సభ్యుల హక్కులు, కేబినెట్ ప్రభుత్వం, ఎన్నికల వ్యవస్థ, శాసన నిర్మాణ ప్రక్రియ, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, కంప్రోటలర్ & ఆడిటర్ జనరల్, అటార్నీ జనరల్, సమన్యాయ పాలన, ఏక పౌరసత్వం, రిట్లు జారీ చేసే విధానం, సమీకృత ఏకీకృత న్యాయ వ్యవస్థ, దేశాధిపతి నామమాత్రపు అధినేతగా వ్యవహరించడం, దిగువ సభ ఆధిక్యత, మంత్రి మండలి దిగువ సభకు బాధ్యత వహించడం.
- **అమెరికా రాజ్యాంగం:-**
  నికిత రాజ్యాంగం, ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ ఆధిక్యత, ప్రవేశిక, న్యాయ సమీక్ష అధికారం, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయశాఖ, రాష్ట్రపతి ని తొలగించే మహాభియోగ తీర్మానం, న్యాయమూర్తుల తొలగింపు, ఉపరాష్ట్రపతి పదవి, వాణిజ్య ,వ్యాపార లావాదేవీలు, అంతర్ రాష్ట్ర వ్యాపారం, రాజ్యాంగ సవరణ ప్రక్రియల్లో రాష్ట్రాలు పాల్గొనడం, దేశాధి నేత పేరు మీద పరిపాలనను నిర్వహించడం.




- **ఆస్ట్రేలియా రాజ్యాంగం:-**
  ఉమ్మడి జాబితా, ఉభయ సభ సంయుక్త సమావేశం, స్వేచ్ఛ ,వాణిజ్య వ్యాపార చట్టాలు.
- **దక్షిణ ఆఫ్రికా రాజ్యాంగం:-**
  రాజ్యాంగ సవరణ పద్ధతి, రాజ్యసభ సభ్యుల ఎన్నిక.
- **రష్యా రాజ్యాంగం:-**
  ప్రాథమిక విధులు, సామ్యవాద సూత్రాలు, రాజ్యాంగ ప్రవేశికలో సామాజిక, ఆర్థిక ,రాజకీయ న్యాయం. దీర్ఘకాలిక ప్రణాళిక.
- **ఐర్లాండ్ రాజ్యాంగం:-**
  ఆదేశిక సూత్రాలు, రాజ్యసభకు సభ్యుల నామినేట్ చేసే విధానం, నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతి, రాష్ట్రపతి ఎన్నిక.
- **జపాన్ రాజ్యాంగం:-**
  జీవించే హక్కు, చట్టం నిర్ధారించిన పద్ధతి.
- **కెనడా రాజ్యాంగం:-**
  అవశిష్ట అధికారాలు కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వడం. రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహాలు కోరడం, బలమైన కేంద్రం గల సమాఖ్య, కేంద్రం ద్వారా గవర్నర్ల నియామకం, సుప్రీంకోర్టు సలహా రూపక పరిధి.
- **జర్మనీ రాజ్యాంగం:-**
  అత్యవసర పరిస్థితి సమయంలో ప్రాథమిక హక్కులను సస్పెండ్ చేయుట.
- **ఫ్రెంచ్ రాజ్యాంగం:-**
  రాజ్యాంగ ప్రవేశికలో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రతత్వం, ఆదర్శాలు. గణతంత్ర విధానం, తాత్కాలిక సభాధ్యక్షుల నియామకం.



నరేష్ జాటోత్ .
రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు.
ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
రామన్నపేట

## క్విజ్ నోబెల్ బహుమతులు - గెలిచిన భారతీయులు

**1. నోబెల్ బహుమతి గెలిచిన మొదటి భారతీయుడు ఎవరు?**
1) C. V. రామన్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) మదర్ తెరెసా 4) సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్

**2. 1913లో సాహిత్యంలో నోబెల్ బహుమతిని గెలుచుకున్న భారతీయులు ఎవరు?**
1) ఆర్. కె. నారాయణ్ 2) విక్రమ్ సేథ్
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) కమలాదాస్

**3. 1930లో కాంతి పర్యవేక్షణ కనుగొన్నందుకు నోబెల్ బహుమతిని పొందిన వ్యక్తి ఎవరు?**
1) సత్యేంద్ర నాథ్ బోస్
2) C. V. రామన్ 3) హెూమీ జె. భాభా
4) జగదీశ్ చంద్ర బోస్

**4. 1983లో సూక్ష్మబలం సిద్ధాంతంలో తన కృషి కోసం నోబెల్ బహుమతిని గెలిచిన భారతీయ శాస్త్రవేత్త ఎవరు?**
1) C. N. R. రావు
2) సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్
3) హర్ గోబింద్ ఖోరానా
4) అబ్దుస్ సలామ్

**5. భారతీయ మూలాలున్న మొట్టమొదటి మహిళా నోబెల్ శాంతి బహుమతి గ్రహీత ఎవరు?**
1) ఇందిరా గాంధీ 2) అరుంధతి రాయ్
3) మదర్ తెరెసా 4) కైలాష్ సత్యార్థి

**6. ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని పొందిన మొదటి భారతీయుడు ఎవరు?**
1) అమర్త్య సేన్
2) వెంకటరమణ రామకృష్ణన్
3) విద్యాధర్ సురాజ్ ప్రసాద్ నాయ్‌పాల్
4) జగదీష్ భగవతి

**7. గ్రీన్ ఫ్లోరోసెంట్ ప్రొటీన్ అభివృద్ధిపై చేసిన కృషికి గాను 2009లో రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతిని పొందిన భారతీయ సంతతికి చెందిన శాస్త్రవేత్త ఎవరు?**
1) వెంకటరమణ రామకృష్ణన్
2) అభిజిత్ బెనర్జీ
3) వెంకటరమణ ఎస్. నారాయణ
4) హర్ గోబింద్ ఖోరానా

**8. వైద్య శాస్త్రంలో లేదా మెడిసిన్ నోబెల్ బహుమతి పొందిన మొదటి భారతీయ జాతి వ్యక్తి ఎవరు?**
1) వెంకటరమణ రామకృష్ణన్
2) హర్ గోబింద్ ఖోరానా
3) అమర్త్య సేన్ 4) సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్

**9. భారతదేశంలో జన్మించి , 2001లో సాహిత్యంలో నోబెల్ బహుమతిని పొందిన నోబెల్ గ్రహీత ఎవరు?**
1) అరుంధతి రాయ్
2) విద్యాధర్ సురాజ్ ప్రసాద్ నాయ్‌పాల్
3) ఆర్. కె. నారాయణ్
4) సల్మాన్ రష్దీ

**10. 2009లో రిబోసోమ్స్ యొక్క నిర్మాణ మరియు లక్షణాలపై చేసిన కృషికి రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతిని పొందిన భారతీయుడు ఎవరు?**
1) వెంకటరమణ రామకృష్ణన్
2) అభిజిత్ బెనర్జీ 3) హర్ గోబింద్ ఖోరానా
4) C. N. R. రావు

**11. ఈ క్రింది నోబెల్ బహుమతులు పొందిన వారిలో భారత దేశంలో జన్మించి, తరువాత అమెరికా పౌరసత్వం పొందిన వారు ఎవరు?**
1) సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్
2) వెంకటరమణ రామకృష్ణన్
3) హర్ గోబింద్ ఖోరానా
4) రఘురాం రాజన్

**12. 2014లో శిశు శ్రమ వ్యతిరేక ఉద్యమం కోసం నోబెల్ శాంతి బహుమతి పొందిన వారు ఎవరు?**
1) మాదర్ తెరేసా 2) కైలాష్ సత్యార్థి
3) మలాలా యూసుఫ్ జయి 4) ఆంగ్ సాన్ సూ కీ

**13. పోస్ట్‌కలోనియల్ ఫిక్షన్‌లో చేసిన కృషికి 2007లో సాహిత్యంలో నోబెల్ బహుమతిని ఎవరు అందుకున్నారు?**
1) సల్మాన్ రష్దీ 2) అరుంధతి రాయ్
3) విద్యాధర్ సురాజ్ ప్రసాద్ నాయ్‌పాల్
4) కమలాదాస్

**14. సూపర్‌స్ట్రింగ్ థియరీ మరియు సూపర్‌సిమెట్రిక్ క్వాంటం ఫీల్డ్ థియరీకి సంబంధించి ఏ భారతీయ సంతతికి చెందిన భౌతిక శాస్త్రవేత్త ప్రసిద్ధి చెందారు?**
1 ) సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్ 2 ) అశోక్ సేన్
3) నంబు యోచిరో 4) C. N. R. రావు

**15. భారతదేశంలో జన్మించిన క్రింది నోబెల్ గ్రహీతలలో ఎవరు ఆర్థిక శాస్త్రంలో 2019లో నోబెల్ బహుమతిని గెలుచుకున్నారు?**
1) అభిజిత్ బెనర్జీ 2) అమర్త్య సేన్
3 ) వెంకట్రామన్ రామకృష్ణన్ 4) రఘురామ్ రాజన్

**16. 1979లో మానవతా సేవలకు నోబెల్ శాంతి బహుమతి పొందిన వారు ఎవరు?**
1) ఇందిరా గాంధీ 2) మదర్ తెరెసా
3) మలాలా యూసుఫ్ జయి 4) కైలాష్ సత్యార్థి

**17. భారత్ దేశంలో ఉన్న మరియు 2001లో నోబెల్ సాహిత్య బహుమతిని పొందిన రచయిత ఎవరు?**
1) R. K. నారాయణ్ 2) సల్మాన్ రష్దీ
3) విద్యాధర్ సురాజ్ ప్రసాద్ నాయ్‌పాల్
4) అరుంధతి రాయ్

**18. 2009లో రిబోసోమ్స్ యొక్క అణు నిర్మాణం పై చేసిన పరిశోధనలకు నోబెల్ శాంతి బహుమతి పొందిన భారతీయ శాస్త్రవేత్త ఎవరు?**
1) వెంకటరమణ రామకృష్ణన్
2) హర్ గోబింద్ ఖోరానా
3) C. N. R. రావు 4) జగదీశ్ చంద్ర బోస్

**19. భారతదేశంలో జన్మించి, ప్రయోగాత్మక ఆర్థికశాస్త్రం ద్వారా పేదరిక నిర్మూలనలో చేసిన కృషికి గుర్తింపు పొందిన MITలో ప్రొఫెసర్ మరియు నోబెల్ ప్రైజ్-గెలుచుకున్న ఆర్థికవేత్త ఎవరు?**
1) అమర్త్య సేన్ 2) అభిజిత్ వినాయక్ బెనర్జీ
3) రఘురామ్ రాజన్ 4) జగదీష్ భగవతి

**సమాధానాలు:**
1. 2) రవీంద్రనాథ్ ఠాగూర్,
2. 3) రవీంద్రనాథ్ ఠాగూర్, 3. 2) C. V. రామన్
4. 2) సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్
5. 3) మదర్ తెరెసా, 6. 1) అమర్త్య సేన్
7. 1) వెంకటరమణ రామకృష్ణన్
8. 2) హర్ గోబింద్ ఖోరానా
9. 2) విద్యాధర్ సురాజ్ ప్రసాద్ నాయ్‌పాల్
10. 1) వెంకటరమణ రామకృష్ణన్
11. 4) రఘురాం రాజన్, 12. 2) కైలాష్ సత్యార్థి
13. 3) విద్యాధర్ సురాజ్ ప్రసాద్ నాయ్‌పాల్
14. 2) అశోక్ సేన్, 15. 1) అభిజిత్ బెనర్జీ
16. 2) మదర్ తెరెసా
17. 3) విద్యాధర్ సురాజ్ ప్రసాద్ నాయ్‌పాల్
18. 1) వెంకటరమణ రామకృష్ణన్
19. 2)అభిజిత్ వినాయక్‌బెనర్జీ



మండా వెంకట అప్పారావు
హైదరాబాద్



20 April
15 APRIL
HAPPY BIRTHDAY
Dinamic Leaders
శాఖమూరి మారుతి నవీన్
రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు




15 APRIL
నరసరావుపేట శాసనసభ్యులు
డాక్టర్. చదలవాడ అరవింద బాబు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
దేశిరెడ్డి చిన్నపరెడ్డి అడ్వకేట్
తెలుగుదేశం పార్టీ నాయకులు